క్లుప్తంగా

లబ్ధిదారుడికి రైతురథం వాహనం అందజేత



రిబ్బన్ కట్ చేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని దుద్దు కూరు గ్రామానికి చెందిన చిగురుపాటి మురళి రైతు రథం ద్వారా ట్రాక్టర్ లబ్ధిపొందారు. వాహనాన్ని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ట్రాక్టర్‌కు రిబ్బన్ కత్తిరించి ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

స్పందనకు అధికారులు హాజరు కావాలి

చీరాల టౌన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన అర్జీల స్వీక రణ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని తహసీల్దార్ జీవిగుం ట ప్రభాకరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన అర్జీలకు సత్వరమే పరి ష్కారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామన్నారు. మండల పరిషత్ కార్యా లయంలో సోమవారం అన్నీ గ్రామ పం చాయతీ కార్యదర్శులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఎం పీడీవో నేతాజీ తెలిపారు. సమావేశానికి హాజ రయ్యే పంచాయతీ కార్యదర్శులు విధిగా పం చాయతీల్లోని పెండింగ్ పనులు, అభివృద్ధి పనులకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పర్చూరు (చినగంజాం): ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గుంటూరు పెద కాకాని శంకర కంటి ఆసుపత్రి, పర్చూరు చిన్మయ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో జూని యర్ కాలేజీ ఆవరణలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 360 మందికి కంటి శుక్లాల పరీక్ష నిర్వహించగా 262 మంది కంటి శస్త్ర చికిత్సకు ఎంపికయ్యారు. వీరందరికి శంకర కంటి ఆసుప త్రిలో ఉచితంగా ప్రయాణం, భోజనం వస తులతో పాటు శుక్లాల శస్త్ర చికిత్స నిర్వహించ నున్నట్లు పాబోలు ఉదయభాస్కర్ తెలిపారు. తన తల్లిదండ్రులు పాబోలు రాధాకృష్ణమూర్తి, ఇందిరాదేవి జ్ఞాపకార్థం శిబిరం ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. శిబిరంలో డాక్టర్ షాయిజా, డాక్టర్ మెహబూబ్, పీఆర్ఓ నాగ బాబు, సిబ్బంది వైద్య సేవలు అందించారు. శిబిరం నందు కాసా అజయ్‌బాబు, కొసన వెంక టేశ్వర్లు, కటారి సత్యం, తాటి లింగేశ్వరరావు రోటరీ సభ్యులు సేవలందించారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం



పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

మార్టూరు: గ్రంథాయలయాల్లో విద్యార్థులకు నిర్వహించే వేసవి విజ్ఞాన తరగతుల ద్వారా వారిలోని ఆసక్తిని గమనించి సృజనాత్మకత తను వెలికి తీయటానికి దోహదపడత న్నాయని మార్టూరు లైబ్రేరియన్ పావులూరి జానకిరామారావు అన్నారు. స్థానిక గ్రంథాల యంలో గత పదిరోజులుగా ప్రభుత్వ పాఠశా లలో చదివే బాలబాలికలకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిబిరంలో ప్రభుత్వ ఉపాధ్యాయులచే శిక్షణా తరగతులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

బల్లికురవ: గ్రంథాలయానికి ప్రతి రోజు వచ్చి పుస్తకాలను చదవటం వల్ల విజ్ఞానాన్ని పెంచు కోవచ్చని బల్లికురవ శాఖా గ్రంథాలయ లైబ్రేరి యన్ ఏ రమేష్‌బాబు అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు వేసవి శిక్షణలో భాగంగా ఆది వారం 14వ రోజు 20 మందికి శిక్షణ ఇచ్చారు.

శింగరకొండ దర్శిని



అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం జ్యేష్ఠ మాసం, మృగశిర నక్షత్రం, తదియ తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5గం టలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహి స్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

జగనన్నతోనే నేతన్నల సంక్షేమం

- చేనేతల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కరణం బలరాం, వెంకటేష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: చంద్రబాబు హయాంలో చేనేత రంగం నిరీ ర్యమైందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సాయశక్తులా కృ షి చేస్తున్నారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూ ర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లు అన్నారు. ఆదివారం కొత్తపేట పంచా యతీలోని బాలా హ్యాండ్‌లూమ్స్ నందు చేనేతల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతి థులుగా పాల్గొన్న కరణం బలరాం, వెంకటేష్‌లు మాట్లాడారు. చీరాలలోని చేనేతలతో తనకున్న సం బంధాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికలలో తమ విజ యానికి చేనేతలు ఎంతో దోహదపడ్డారన్నారు. నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న చేనేతలను అన్ని విధాలా ఆదుకుంటామని, వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామ న్నారు. సీఎం జగన్ కూడా చేనేత రంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.24 వేలు చొప్పున లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని గుర్తు చేశారు. అలానే చేనేత కుటుంబాలకు వంద యూనిట్లు ఉచిత విద్యు త్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అవకాశాన్ని కొందరు సమాచారం లేక సద్వినియోగం చేసుకోలే కపోతున్నారని, ప్రతి ఒక్కరూ విద్యుత్‌శాఖ అధి కారులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఆధునిక సమాజంలో చేనేత వస్త్రాలు కూడా మంచి డిమాండ్ ఉందని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. రాజకీయాలకు అతీతంగా చేనేతల అభ్యున్నతికి కృషి చేస్తామ న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చేనేత నాయకులు బండారు జ్వాలా, దామర్ల శివసాంబయ్య, గోలి జగదీష్, గోలి స్వాతి, దాసరి రామకృష్ణ, తోకల అనిల్, గోలి వెంకటమల్లిఖార్జునుడు, చిలుకోటి శ్రీను, గోలి జ్ఞానప్రసాద్, గోలి గిరిధర్, గంగాధర్, ఉడతా రమే ష్, గుంటి శ్రీనివాసరావు, ఆకురాతి రామకోటే శ్వరరావు, కూరపాటి నరసింహారావు, సజ్జా పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్య పరిచేవే రచనలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహిత్యవేత్తలు



చెన్నుపాటి దంపతులను సన్మానిస్తున్న పెద్దలు

అద్దంకి: ఉపాధ్యాయ ఉద్యమ నేతగా పనిచేసిన చెన్నుపాటి రామాంజనేయులు రచనలు ప్రజలను చైతన్య పరచే విధంగా ఉన్నాయని ఏపీటీఎఫ్ సం ఘ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల అన్నారు. స్థానిక చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో ఆదివారం నిర్వహించిన చెన్నుపాటి రామాంజనేయులు రచించిన వర్తమానం కావ్య ఆవిష్కరణసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సభకు జ్యోతి చంద్రమౌళి అధ్యక్షత వహించారు. డాక్టర్ చేబ్రోలు నాగేశ్వరరావు కావ్యాన్ని ఆవిష్కరించగా ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు శింగరాజు రామకృష్ణయ్యకు అం కితం ఇచ్చారు. ఆయన తరుపున ఆయన అల్లుడు యూవీ రత్నం పుస్తకాన్ని స్వీకరించారు. ప్రముఖ సాహితీవేత్త పద్య కవి డీవీఎం సత్యనారాయణ కావ్యాన్ని సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తమానంలో జీవించే కవి చెన్ను పాటి అన్నారు. ఆయన నిత్యం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మంచి చెడుల గురించి స్పందించి పద్యాలు రాస్తున్నారని చెప్పారు. 151 పద్యాల సమాహారంగా రచించిన ఈ కావ్యంలో దేశాన్ని తమపాలనతో ఇక్కట్ల పాటు చేసి ప్రస్తుతం నానా బాధలు పడుతున్న బ్రిటీష్ దుస్థితి గురించి, పంట పొలాలు వెంచర్లుగా మారి పండే పొలాలు లేని పరి స్థితి, సంస్కృతి సంప్రదాయం కనుమరుగు కావడం గురించి రాసిన పద్యాలను సోదాహరణం గా వివరించారు. తరువాత సాహితీవేత్త వడలి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ సాహితీ లోకంలో నిరాడంబర మూర్తి చెన్నుపాటి అన్నారు. ఆయన పద్యాల్లో చమక్కులు, చుర్కులు ఉంటాయని గుర్తు చేశారు. గొప్ప ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయ ఉద్యమ నేతగా, నేడు రచయితగా సమాజ హితం కోరే కావ్యాలు రాస్తున్నారన్నారు. తరువాత మద్రాసు యూనివర్శిటీ తెలుగు ప్రొఫెసర్ విస్తాలి శంకరరావు, యూవీ రత్నం ప్రసంగించారు. సభానంతరం చెన్నుపాటి రామాంజనేయులు దం పతులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు శింగరాజు రామకృష్ణయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో గాడేపల్లి దివాకరదత్తు, అనీల కుమార సూరి, ధర్మవరపు శ్రావణ్‌కుమార్, మస్తా న్, పీసీహెచ్ కోటయ్య, చెన్నుపల్లి నాగేశ్వరరావు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, అద్దంకి లేవీ ప్రసాద్, సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

టెన్నిస్‌బాల్ క్రికెట్ విజేత ఇస్లాంపేట



క్రికెట్ విజేతలకు బహుమతులందిస్తున్న ముఖ్య అతిథులు

చినగంజాం: రాష్ట్ర స్థాయిలో చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న టెన్నిస్ బాల్ మినీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ ఆటతోముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఇస్లాంపేట ఫ్రెండ్స్ జట్టు, గౌస్ ఫ్రెండ్స్ జట్టు తలపడగా ఇస్లాం పేట ఫ్రెండ్స్ జట్టు విజయ సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. అనం తరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్ర మంలో మొదటి బహుమతి చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి రూ.15 వేలు, రెండో బహుమతి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు దేవరకొండ సుబ్బారావులు రూ.10 వేలు అందజేశారు. మూడో బహుమతి కొత్తపాలెం ఎంపీటీసీ మరపాల రాం బాబు రూ.8 వేలు, నాలుగో బహుమతి ఆసోది సురేష్‌రెడ్డి రూ.6 వేలు, ఐదో బహుమతి రూ 4 వేలు వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మలపెంట శ్రీనివాసరావు సీసీఎల్ ఫ్రెండ్స్ జట్టుకు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు గుంటూరి వినయ్, షేక్ మున్నా, గుడిసె వంశీ, షంషీర్, ఇమ్రాన్, రియాజ్, షాహుల్, మౌలాలి, కరిముల్లా, నజీం బాషా తది తరులు పాల్గొన్నారు.

రోడ్డు మార్జిన్‌లోకి దూసుకెళ్లిన లారీ



ఇంటి మార్జిన్‌లోకి దూసుకెళ్లిన లారీ

బల్లికురవ: డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవటంతో లారీ అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం బల్లికురవ గ్రామంలో జరిగింది. అందిన సమాచారం మేరకు.. ఒంగోలు నుంచి అద్దంకి, బల్లికురవ మీదుగా ఈర్ల కొండ క్వారీకి మెటిరీయల్‌తో లారీ వెళ్తోంది. ఈక్రమంలో డ్రైవర్ నిద్రమత్తు కారణంగా కక్కెర బుజ్జి ఇంటి సమీపంలోకి రాగానే మార్జిన్‌లోకి దూసుకెళ్లింది. ఇంటి ప్రహరీ, మెట్లు, ఇంటి ముం దు ఉంచిన బైకు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ



మైక్‌సెట్ బహూకరిస్తున్న క్లబ్ సభ్యులు

యద్దనపూడి: మండలంలోని యనమదల గ్రామం లో వేంచేసి ఉన్న వీరాంజనేయస్వామి దేవస్థానా నికి వాసవీక్లబ్ యద్దనపూడి ఆదివారం రూ.30 వేలు విలువైన మైక్‌సెట్‌ను అర్చకుడు కృష్ణమాచా ర్యులకు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్‌స భ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో చిలకలూరిపేట మోడ్రన్ విద్యాసంస్థల అధినేత చేబ్రోలు మహేష్, చిలకలూరిపేట మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చేవూరి కృష్ణమూర్తి, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోలిశెట్టి హనుమంతురావు, క్లబ్ ప్రెసిడెంట్ దారా బాలసుబ్బారావు, తది తరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణకు కృషిచేయాలి



మేదరమెట్లలో ర్యాలీ చేస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు

మేదరమెట్ల: హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా మేదరమెట్లలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాగర్ మాట్లాడుతూ ప్రపంచంలో 40 మిలియన్ మంది ఎయిడ్స్ బాధితులు ఉన్నారని, అది ప్రబలకుండా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. చాలా మంది యువత హెచ్ఐవీ బారిన పడటం బాధాకర మన్నారు. విచ్చలవిడి శృంగారం వల్ల కలిగే నష్టాలు, వ్యాధులపై ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలపై ఉందని పేర్కొన్నారు. హెచ్ఐవీ బాధితులపై వివక్షత చూపించకూడదని, వారిపై ప్రేమ ఆదరణ కలిగి ఉండి ఆత్మస్థైర్యం కలిగించాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓఆర్ డబ్ల్యూ కృష్ణవేణి, పీఈలు శారద సువార్త వెంకటేశ్వ రమ్మ, ఏఎన్ఎం రాధా సిబ్బంది పాల్గొన్నారు.



అద్దంకిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అద్దంకి రూరల్: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవ గాహన కలిగి ఉండాలని అద్దంకి సీహెచ్‌సీ వైద్యా ధికారి ఓబుల్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి అం తర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సంద ర్భంగా అద్దంకిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ యువత ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఓఆర్‌డబ్ల్యూ కరుణ, పీఈలు రాధాపార్వతి, ఐసీటీసీఏ ఆర్డీ కౌన్సి లర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

తీరంలో సండే సందడి



వాడరేవులో స్నానం చేస్తున్న పర్యాటకులు

చీరాల టౌన్: వేసవిలో ఎండలు దంచికొడుతు న్నా.. పర్యాటకులు మాత్రం తీరానికి పోటెత్తారు. ఆదివారం మండలంలోని వాడరేవు సముద్రతీర ప్రాంతం పర్యాటకులతో కిటకిటలాడింది. ఎం డలు విపరీతంగా కాస్తుండటం, వేసవి సెలవులు కావడంతో సముద్ర తీరం ఒడ్డున సేదతీరేందుకు పర్యాటకులు వాడరేవు తీరానికి చేరుకున్నారు. చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలకు చెందిన ప్రజలతో పాటు గుంటూరు, విజయ వాడ, తెలంగాణా రాష్ట్రంలోని పట్టణాలకు చెం దిన వారు సైతం కుటుంబ సభ్యులతో వాడరేవు చేరుకుని సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆనందంగా గడిపారు. సెలవుదినాల్లో వాడరేవుకు పర్యాటకులు అధికంగా వస్తారని తెలిసినప్పటికీ పంచాయతీ అధికారులు తీరం ఒడ్డున కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారు. సము ద్రంలో స్నానం ఆచరించిన మహిళలు బట్టలు మార్చుకునేందుకు ఇబ్బందులు పడ్డారు. తీరం ఒడ్డున మంచినీటి సౌకర్యం లేక యాత్రీకులు అవస్థలు పడ్డారు. అధికారులు తీరును పర్యాట కులు విమర్శిస్తున్నారు.

పంచలోహాల ముఖమండపం బహూకరణ



ఆలయ ముఖద్వారానికి ఏర్పాటు చేసిన పంచలోహ ముఖమండపం



ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వేటపాలెం: రామన్నపేట శివారులో పంట పొలాల్లో వేంచేసియున్న కనక నాగవరపమ్మ అమ్మవారికి దాత రూ. 2.25 లక్షల విలువగల పంచలోహాలతో కూడిన ముఖ మండపాన్ని దాతలు ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో దాత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈవో జీవీఎల్ కుమార్ మాట్లా డుతూ వేటపాలేనికి చెందిన మంచాల శ్రీనివా సరావు, నాగదుర్గ దంపతుల కోరిక నెరవేరినం దుకు పంచలోహాలతో ముఖమండపం ఇచ్చారని తెలిపారు.

ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు..

కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థాన వద్ద చేరు కున్న మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటే శ్వర్లు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను దుశ్శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బండ్ల బాబు, బానుమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఆరోగ్యం



క్రీడలను ప్రారంభిస్తున్న క్లబ్ సభ్యులు

అద్దంకి రూరల్: క్రీడలు మానసిక, శారీరక ఆరో గ్యాన్ని ఇస్తాయని అద్దంకి వాసవీ క్లబ్, వాసవీ వనిత క్లబ్ కేబినెట్ గవర్నర్ ఉటుకూరి ఉమా అన్న పూర్ణ అన్నారు. ఆదివారం క్లబ్‌ల ఆధ్వర్యంలో షటిల్, చదరంగం పోటీలు శింగరకొండ సమీపం లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. గెలు పొందిన విజేతలకు ఐతసీ ఆఫీసర్లు బ్రహ్మానందం , సత్యనారాయణ, కొంజేటి సురేష్‌లు బహుమ తులు అందజేశారు. కేబినెట్ సెక్రటరీ గ్రంధిలక్ష్మీ నాగరాజకుమారి, కేబినెట్ ట్రెజరర్ బైసాని అనం తర సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ అందిస్తున్న కరణం యూత్ సభ్యులు

చీరాల రూరల్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ స్ఫూర్తితో ఆదివారం స్థానిక కారం చేడు రోడ్డులోని ఉజిలిపేటలో ఆర్చ్ వద్ద కరణం యూత్ సభ్యులు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. 700 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు చేస్తున్న సేవ లను దృష్టిలో పెట్టుకుని తాము కూడా తమవంతు బాధ్యతగా ప్రజలకు చిరు సాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆవుల భరత్ కుమార్, శామ్యూల్, రాజేష్, రాకేష్, రంజిత్, అవినాష్, ఇస్సాకు, తేజ, అభిలు మాట్లాడారు.

బైకును ఢీకొట్టిన కారు

బల్లికురవ: కారు బైకును ఢీకొట్టటంతో బైకిస్టు తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈఘటన శనివారం జరగగా వైద్యాశాల నుంచి అందిన ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదుతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వీ. వేమన తెలిపారు. మండలంలోని గొర్రెపాడు గ్రామా నికి చెందిన జీ. భూపతిరెడ్డి పనుల నిమిత్తం గ్రామం నుంచి కొప్పరపాడు గ్రామానికి బైకుపై వెళ్తున్నాడు. వినుకొండ రోడ్డులో నుంచి నార్కెట్‌పల్లి-మేదరమెట్ల నామ్ రహదారిలో వస్తుండగా ఒంగోలు వైపు వెళ తున్న కారు బైకును ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రగా యాలైన భూపతిని స్థానికులు చికిత్స నిమిత్తం నరస రావుపేట వైద్యశాలకు తరలించారు.

ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు



సిబ్బందికి సూచనలు ఇస్తున్న రూరల్ సీఐ మల్లికార్జునరావు

వేటపాలెం: రామాపురం-కఠారివారిపాలెం మత్స్య కార గ్రామాల మధ్యన ఉద్రిక్తతలు చోటుచేసుకో కుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చీరాల రూరల్ సీఐ మల్లికార్జునరావు తెలిపారు. చీరాల రూరల్, వేటపాలెం పోలీసు స్టేషన్ పరిధిలోని సిబ్బందితో రెండు గ్రామాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం అంతా ప్రశాంతంగా ఉందన్నారు. ఎటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



ప్రతిజ్ఞ చేస్తున్న ఫారెస్ట్ అధికారులు, ప్రజలు

అద్దంకి రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అటవీశాఖ బీట్ ఆఫీసర్ రమేష్ అన్నారు. జార్లపాలెం సమీపంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవా లన్నారు. ఇంధన జలసంరక్షణ, ప్లాస్టిక్ నియం త్రణ, ఈ-వ్యర్థాలు తగ్గించుకోవటం, ఆరోగ్యకర జీవనవిధామన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, శ్రీనివాస్, మహమ్మద్ కిఫాయితుల్లా, ఏపీవో గాయిత్రి లక్ష్మి, జేఈ నాగరాజు, పేతురు, జార్లపాలెం సర్పంచ్ సుశీల, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

కుక్కదాడిలో యువకుడికి గాయాలు

ముండ్లమూరు: మండల కేంద్రమైన ముండ్లమూరు ఎస్సీ కాలనీలో కుక్క దాడి చేయటంతో యకుడికి గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన పునీత్ కుమార్ ముండ్లమూరులో పొక్లెయిన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పనిచేసిన నగదును అడిగేందుకు ఆదివారం ఎస్సీ కాలనీకి వెళ్లాడు. అక్కడ కుక్క దాడి చేయటంతో గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్స అనంతరం వ్యాక్సిన్ వేశారు. తరచూ కుక్కలు ఎవరో ఒకరిపై దాడి చేస్తుండటంతో గాయాలపాలవుతున్నారు.

హాకీ శిక్షణ శిబిరం ప్రారంభం



హాకీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ జవహర్, ఎస్సై రామిరెడ్డి

చీమకుర్తి: స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలు క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హాకీ శిక్షణ శిబిరాన్ని జేవీవీ జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బీ జవ హర్, ఎస్సై జీ రామిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు హాకీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరికీ ఉచితంగా శిక్షణ ఇస్తు న్నట్లు కోచ్ వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో పోకూరి రామకృష్ణారెడ్డి, గొల్లపూడి శ్రీహరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.